కళాపైనే.. అచ్చెన్న అస్త్రం!

(మొదలిపేక్ తరువాయి)

లేకుండా కేవలం పాలకొండ నియోజకవర్గంలోని పార్టీకి సంబంధించిన వ్యక్తులతో ఒక కమిటీ వేసి ఆగస్టు 2న మరో సమావేశం జరపడానికి నిర్ణయించారు. ఈ కమిటీ ఆలోచన మేరకు అందరూ నడుచుకోవాలని సూచించారు. దీంతో సాధారణంగానే అచ్చెన్న మార్కు రాజకీయం బయటపడిందని ఆ పార్టీ వర్గాలే చెప్పుకుంటున్నాయి. పాలకొండ నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్ నిమ్మక జయకృష్ణ, పాలకొండ ఎంపిపి ప్రతినిధి వారాద సుమంత్ తదితరులు కిమిడి కళావెంకటరావు గ్రూపు కాగా, పాలకొండ జెడ్పీటిసి సామంతుల దామోదరరావు తదితరులు కింజరాపు గ్రూపులో ఉన్నారు. ఇటీవల జరిగిన జన్మభూమి కమిటీలు, మండల, గ్రామ కమిటీల్లో తమను పట్టించుకోలేదని ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణపై ప్రత్యర్థి వర్గం మాటలదాడి చేసింది. దీనికి అచ్చెన్న సమాధానం ఇస్తూ, జరిగిందేదో జరిగిపోయింది. భవిష్యత్తు లోనైనా పాలకొండను టిడిపి పరం చేయాలని అంటూనే మరో మార్గం గా కేవలం నియోజకవర్గ స్థాయి టీడర్లతో ఆగస్టు 2న మరో సమావేశం ఏర్పాటుకు నిర్ణయించారు. అంతే కాకుండా మరొకర ప్రమేయం లేకుండా కమిటీ ఆమోదం మేరకే ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు కార్యకర్తలకు ఇవ్వాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి తాను హాజరవుతానని చెప్పుకొచ్చారు. కమిటీలో బయటివారికి అవకాశం ఇవ్వకుండా నియోజకవర్గ పరిధిలోని వారే ఉండాలని స్వయంగా అచ్చెన్నాయుడు సూచించడం విశేషం. దీనిని బట్టి ఎక్కడ కళా వెంకటరావు కలుగజేసుకుంటారోనన్న ఆందోళన అచ్చెన్నాయుడులో కొట్టొచ్చినట్లు కనిపించిందని ఆ పార్టీ వర్గాలు గుసగుసలాడుకున్నాయి. టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న కళా అంతే కాకుండా సామాజికవర్గ పరంగా పాలకొండ ప్రాంతంపై పట్టున్న కళాను నిలువరించే ప్రయత్నం సరికాదని, ఇది భవిష్యత్తుకు ఎంతమాత్రం సరికాదన్న వాదనలు వినిపించాయి. అంతే కాకుండా నియోజకవర్గం నుంచి మాజీనాయకుడు, పార్టీ శిక్షణా తరగతులకు హాజరు శాతం పూర్తిగా తగ్గించటం ఆ పార్టీ పరిశీలకులుగా వచ్చిన రెడ్డి సుబ్రహ్మణ్యం, వేణుగోపాల్‌తో ఇన్‌చార్జ్ జయకృష్ణపై అచ్చెన్నాయుడు మొట్టికాయలు వేయించారన్న అభిప్రాయం వ్యక్తమైంది. మరోవైపు పార్టీ సీనియర్ లీడర్లు ఎన్ని రాజు, మజ్జి సీతారాంలు, సామంతుల దామోదరరావు, వారాద సుమంత నాయుడులు పార్టీ బలహీనంగా ఉందడంపై వివరించే ప్రయత్నం చేశారు. ఒకరిపై ఒకరు ఆధిపత్యం కోసం పాలకొండ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతే కాకుండా జన్మభూమి కమిటీల్లోనూ, మండల, గ్రామ కమిటీల్లో ఉన్న భళగంగా చెప్పి పెట్టకుండా పేర్లు తొలగించడం వంటివి చేస్తున్నారని పరిశీలకుల ముందు వాపోయారు. నీరు-చెట్టు పనులు కార్యకర్తలకు సక్రమంగా కురిపించాల్సి ఉన్నా కొందరి పరమే అవుతున్నాయని సీనియర్ కార్యకర్తలు పూర్తిగా నష్టపోవాల్సి వస్తుందని పరిశీలకుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి ప్రధాన కారణం నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఇతర సీనియర్ లీడర్ల మధ్య సమన్వయం లేకపోవడం వల్లేనని కిందిస్థాయి కార్యకర్తలు వాపోయారు. చివరిగా పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ పరిటాల సునీత, పార్టీ పరిశీలకులు రెడ్డి సుబ్రమణ్యం, వేణుగోపాల్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గౌతు శిరీషలు మాట్లాడుతూ జరిగిందేదో జరిగిపోయిందని, ఇకపై కలిసొద్దాం. భవిష్యత్తు కోసం ఆలోచించాలని, ఇవన్నీ చిన్న చిన్న సమస్యలేనని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా తోడుగా మంత్రి అచ్చెన్నాయుడు ఉన్నారని భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. ఇదంతా అచ్చెన్నాయుడు కనుసన్నల్లోనే జరిగిందన్నది బహిరంగ మైనట్లయిందని సమావేశం అనంతరం ఆ పార్టీ వర్గాలు గుసగుస లాడుకున్నాయి.

సమీక్షలో పాల్గొన్న పాలకొండ నియోజకవర్గ నేతలు

కలుమటపై చిటపట :

అనంతరం పాతపట్నం నియోజవర్గానికి సంబంధించి సమీక్ష నిర్వహించారు. ఇందులో కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు లోతుగెడ్డ తులసీ వరప్రసాద్, నివాగం సర్పంచ్ టంకాల రమణరావు, మదనపురం సర్పంచ్ మాధవరావు, దిమిలి సర్పంచ్ దారపు రామకృష్ణ, కొత్తూరు ఎం.పి.టి.సి వడమ శ్రీను, ఆకులతంపర సర్పంచ్ మోడ సుధర్మనరావు, కొత్తూరు సర్పంచ్ లోతుగెడ్డ శ్రీదేవిలతోపాటు మరికొందరు పార్టీలోకి కొత్తగా వచ్చిన ఎమ్మెల్యే కలమట వెంకటరమణపై ఫిర్యాదు చేశారు. గతంలో రమణ.. పార్టీలో మారినప్పుడు ఆయన వెంట పార్టీలు మారినవారికే ప్రస్తుతం ఎమ్మెల్యే ప్రాధాన్యత ఇస్తున్నారని మొదటి నుంచీ తెలుగుదేశం పార్టీలో ఉన్నవారికి ఒక్క పనికూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. కలమట రమణ.. పార్టీలోకి వచ్చిన తర్వాత సీనియర్ల ప్రాబల్యం తగ్గిందని దీనికి అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్‌లో పాపట్టం స్థానాన్ని కోల్పోవాల్సి వస్తుందన్నారు. కేవలం ఎమ్మెల్యే నెనుక పార్టీలోకి వచ్చిన వారికి మాత్రమే 'నీరు-చెట్టు' పనులు ఇస్తున్నారని, వారే 'జన్మభూమి' కమిటీలో కూడా ఉన్నారని ఇలా అయితే ఇక్కడ పార్టీ బతికి బట్ట కట్టడం కష్టమన్నారు. బుధవారం శ్రీకాకుళం, ఎచ్చెర్ల, రాజాం, పాతపట్నం, పాలకొండ నియోజక వర్గాలకు సంబంధించి సమీక్ష జరగాల్సి ఉండగా, మధ్యాహ్నాం నాలుగు గంటల సమయానికి పాలకొండ, పాతపట్నం నియోజకవర్గాల సమీక్ష మాత్రమే పూర్తయింది.

9elements
The concept studio.....
Ph: 89785 62678
70955 00256
SRIKAKULAM

మీ వివాహాది శుభకార్యములకు
అత్యాధునిక 5డి
ప్రమాణాలతో శిక్షణ పొందిన
సాంకేతిక నిపుణులతో
కాన్సెప్ట్ వీడియోగ్రఫీ
మరియు ఫోటోగ్రఫీ
మా ప్రత్యేకత.

- Concept wedding video/Photography
- Wedding Sets
- Event Managment
- School of Acting / Direction
- Film Making
- 5D Camera Unit for Rent

4న మంత్రి కార్యాలయం ముట్టడి

(సత్యంన్యూస్, శ్రీకాకుళం అర్బన్)

కార్మిక సమస్యలు పరిష్కారానికి ఆగస్టు 4న ఛలో మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని కార్మికులంతా విజయవంతం చేయాలని సిటు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.త్రినివాస్, డి.గోవిందరావులు పిలుపునిచ్చారు. సిటు కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. తాము అధికారంలోకి వస్తే కార్మికులందరికీ వేతనాలు పెంచుతామని టిడిపి వాగ్దానం చేసిందని, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ యాజమాన్యాలతో కుమ్మక్కై కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కార్మిక మంత్రి అచ్చెన్నాయుడు కార్మికులకు ఉపాధి కల్పించాల్సింది పోయి కొవ్వాడ అణువిద్యుత్ పరిశ్రమను నెలకొల్పితే నిరుద్యోగులకు ఉపాధి దక్కుతుందని చెప్పడం దురదృష్టకరమన్నారు. ఉపాధి మాట పక్కన పెట్టి జిల్లా ప్రజల ప్రాణాలు కోల్పోయే పరిశ్రమలను నెలకొల్పడం ఎంతవరకు సమంజసమని మంత్రిని ప్రశ్నించారు. కార్మికులం దరికీ పిఎఫ్, ఇఎస్‌ఐను అమలు చేయాలని, కార్మిక చట్టాల సవరణను ఆపాలని వివిధ రంగాల్లో పని చేస్తున్న కార్మికులంతా మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడికి రావాలని పిలుపునిచ్చారు. అలాగే సెప్టెంబరు 2న దేశవ్యాప్త సమ్మెను చేపడతామని తెలిపారు.

ఉన్నత ఆలోచనలతోనే విజయం!

- జిల్లా కలెక్టర్ లక్ష్మీనృసింహం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం టౌన్)

యువత ఉన్నతమైన ఆలోచనలు కలిగి ఉన్న నాడే విజయం సాధించే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ పి.లక్ష్మీనృసింహం పేర్కొన్నారు. అంబేద్కర్ విశ్వ విద్యాలయంలో బుధవారం ఎస్సి, ఎస్టీ వేతనాల అధికారుల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక పరమైన అంశాలు కొంతవరకు అటంకంగా ఉంటాయని వాటిని అధిగమించాలని సూచించారు. అప్పుడే లక్ష్యాలను చేరుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. వైస్‌చాన్సలర్ ఎం.చంద్రయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రజాధ్యాలను పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ గంట తులసీరావు, సీతంపేట ఐటిడిఎ పిఒ జె.వెంకటరావు, ప్రొఫెసర్ చిరంజీవి, జగన్మోహనరావు, కె.ఎస్.ధనుంజయరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎస్.ఎస్.నాయక్, బిడ్డిక అద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

అణువిద్యుత్ పనులు చేపట్టాలి

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

రణస్థలం మండలం కొవ్వాడలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న అణువిద్యుత్ కేంద్రం పనులు తక్షణమే చేపట్టాలని టి.డి.పి. రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకటరావు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ పి.లక్ష్మీనృసింహం అధ్యక్షతన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అణువిద్యుత్ కేంద్రం పనులు వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టాలని సృష్టం చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ వివేక్‌యాదవ్, జిల్లా రెవెన్యూ అధికారి బి.కృష్ణధారతి, రెవెన్యూ డివిజనల్ అధికారి బలివాడ దయానిధి, కొవ్వాడ భూసేకరణ అధికారి సీతారామారావు, కొవ్వాడ అణువిద్యుత్ కేంద్ర ప్రతినిధి రమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ఒక ఫౌండేషన్.. వెయ్యి మంది సైన్యం

"యుద్ధం చేయాలి.. ఎవరిపై?
దీపం ధూపం సరే.. ప్రార్థన పరిధి ఎందాకా?
నీ పరుగు సరే నీ గెలుపు సరే.. బతుకు కళ దిద్దేది ఎవరని?
జడ పదార్థంలోనే దేవుడ్ని వెతుకుతున్న నువ్వు
చైతన్యపూర్ణత మనిషిలో ఎందుకని చూడవు?
లేనిదానిని అన్వేషించలేక చేసిన ఆశ. ఎందుకని?
ఉన్నదాంతోనే చుట్టూ ఉన్న అనుకూలతని చక్కదిద్దేవి ఆశయం."

చూపులేని ఆ..కుర్రాడి జీవితం ఒకప్పుడు గాఢాంధకారం. ఇప్పుడు వేవేల కాంతులమయం. సమస్యలు ఎన్నో.. పరాధీనతే పరమ వధిగా ఉండే జీవితాలూ ఉన్నో.. కన్నీటి ప్రవాహం కొంతకాలమే. గాయాలూ కొంతకాలమే. రుగ్మతల నిర్మూలనతోనే సమాజ పరివర్తన సాధ్యం. మార్పు కాదు కావాల్సింది పరివర్తన అని అనేది ఇందుకే. అతడు కోరుకునేది ఇదే! జ్ఞానమయ ప్రపంచంలో సుబోధకం కానివన్నో.. ఓ సామాన్యుడి చుట్టూ వెలసి సామాన్యుడే తీర్చగలదు అన్నది ఈ కుర్రాడి నమ్మకం. కాదు ఇదే అనుభవంలోకి వచ్చిన వాస్తవం. రుజువుకు నోచుకున్న నిర్ధాంతం. పరివర్తన అన్నది విస్తృత పదం. అది నిరంతర సాధనతోనే సాధ్యం. మార్పు అన్నది చిన్నపదం అంటారాయన. సుదీర్ఘ ప్రయాణం అంతఃప్రపంచం నుంచి మొదలవ్వాలి. బాహ్య ప్రపంచంలో సత్ కార్యాంశికి అడొక నాంది కావాలి. ఔను! పరివర్తన అంటే.. నిన్ను నువ్వు సంస్కరించుకోవడమే... నీ నుంచి నా వరకూ ప్రయాణించి, మనం అన్న భావనను తోటి ప్రపంచంలో స్థిరీకరించడమే! దేవుడు కోసం వెచ్చించేత కూడా కాదు సాయం చేయాలన్న తలంపు మీకుంటే..! దూసి సూర్య విజయ్‌భరద్వాజ్ ట్ మాస్టారిగా పని చేస్తూ.. తనవంతుగా లాసా ఫౌండేషన్ నెలకొల్పారు. దీన్నొక ఫౌంటైన్ హెడ్‌గా తీర్చిదిద్దాలని తపిస్తున్నారు. రండి! ఆ కథేంటో తెలుసుకుందాం.

భరద్వాజ్

కోటిలో నూటికో ఒక్కరు.. ఎప్పుడో ఎక్కడో పుడతారు..

గుర్తుందిగా ఈ పాట. ఈ గానలహరి ఈ కుర్రాడి జీవితానికీ వర్తితం. వేదన నిండిన గతం అతడి సొంతం. అక్కడి నుంచి దాటొచ్చాక చేసిన ప్రతి ప్రయత్నం విజయవంతం. ఎందరికో స్ఫూర్తిదాయకం. అమ్మ.. ఎం.సీతాలక్ష్మి శ్రీకాకుళం మున్సిపాలిటీలోనే ఉపాధ్యాయురాలిగా పనిచేసి పదవీవిరమణ చేశారు. మూడో తరగతి చదువుకుండగానే రెటినైటిస్ పిగ్మెంటోసా అనే వ్యాధి బారినపడి క్రమక్రమంగా చూపు కోల్పోయారాయన. ఎన్ని ఆస్పత్రులకు తిరిగినా

> ఆ.. అమ్మాయి బాగా చదువుతుంది. చురుకైన పిల్ల. తెలివిగల పిల్ల. ఉన్నట్టుండి స్కూల్‌లో ఆడుకుంటూ.. ఆడుకుంటూ కడుపునొప్పితో పడిపోయింది. హాస్పిటల్‌లో జాయిన్ చేస్తే ఎంపడిసైటిస్ ఆపరేషన్ చేయాలన్నారు. లాసా ఫౌండేషన్ నేనున్నా అంది. సాయం అందించింది. తల్లిదండ్రులు ఆస్పత్రికి వచ్చేలోగానే ఆపరేషన్ పూర్తైంది. అటుపై స్కూల్ టాపర్‌గా నిలిచింది. ఆ.. అమ్మాయి పేరు గానుగుల హోకి. అరసవల్లి ఎంహెచ్ స్కూల్‌లోనే పదో తరగతి చదివి ప్రతిభ చాటుకుంది.

ఓ స్ఫూర్తిప్రదాత.. ఓ నాయకుడే.

ఇంకా చెప్పాలంటే ఈ సామాన్యుడి విజయం శిఖర సమానం.

- రత్నకిశోర్ శంభుమంచాది

ఎందుకంటే..?

లోకాస్సమస్తా సుఖినోభవంతు అన్న అర్షవాక్యా నికి కార్యాచరణ ఇవ్వాలన్నది భరద్వాజ సంకల్పం. ఇందులో భాగంగానే మూడేళ్ల కిందట విజయదశమి రోజున ఈ ఫౌండేషన్ ప్రారంభించారు. దీనికో వెబ్‌సైట్‌ని రూపొందించారు. దీని రూపకర్త ఖమ్మంలో ఎస్‌బీహెచ్ మేనేజర్‌గా పనిచేస్తున్న సుంకర విజయ్‌కుమార్. ఈయన దీని మేన (శ్రీకాకుళమే. ఆయనతోపాటు ఈ సంస్థ నిర్వహణలో యాళ్ల జగదీశ్(అడ్మినిస్ట్రేటర్), కె.వి. సూర్యప్రకాశ్(కో-అర్గనైజర్) క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. మొత్తంగా.. నలుగురు. ఆరంభంలో వ్యవస్థాపక సభ్యులు ఇరవై ఒక్కరు. ఇప్పుడు వెయ్యమంది. అదీ దేశ వ్యాప్తంగా..!

లక్ష్యదారుల గుర్తింపు ఇలా..

ఈ సంస్థలో ఎవరైనా పేరు నమోదు చేసుకోవాలంటే వారి గురించి కచ్చితంగా ఆరా తీస్తారు. సంస్థకు చెందిన ఎవరైనా ఓ వ్యక్తి రిఫరెన్స్ ఇస్తేనే సభ్యత్వం ఇస్తారు. ఓసారి సభ్యత్వం ఇచ్చాక ఒక్క యూనిట్ మొత్తాన్ని (108 రూపాయలు) చెల్లించాక ఐడెంటిటీ కార్డు ఇస్తారు. అలా నమోదైన వ్యక్తి తన పరిధిలో ఎవరైనా సాయం కోసం ఎదురుచూస్తున్నారన్న సంగతి హెల్ప్‌లైన్‌కి ఫోన్ చేసి చెప్పాక, ఆ..వ్యక్తికి సంబంధించిన వివరాలన్నిటినీ నిర్ధారణ చేసుకుంటారు. అటుపై ఆ.. కార్యకర్తకోసే సాయం అందిస్తారు. ఇలా చేసే ప్రతి కార్యక్రమానికి ఫొటో ఎవిడెన్స్ తప్పని సరి! ఇక సంస్థకు వచ్చే ప్రతి విరాళానికీ రశీదు పంపుతారు. ఖర్చు పెట్టే ప్రతి రూపాయికీ లెక్క చెబుతారు. కార్యకర్తలే వారధులుగా సంస్థని మున్ముందుకు నడిపిస్తూ దేశవ్యాప్తంగా తమ సేవలను విస్తృతం చేయాలన్నది సమీప దూరంలో ఉన్న లక్ష్యమని చెబుతారు భరద్వాజ. వ్యవస్థాపక అధ్యక్షుడు (భరద్వాజ) హాజరైనా/కాకున్నా ఓ సారి లభిదారుని ఎంపికే సజావుగా పూర్తయ్యాక ఈ సంస్థ తరఫున సాయం మాత్రం తప్పక అందుతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే..ఇది కులమత, జాతులకు అతీతంగా నడుస్తోన్న్న సంస్థ. సో.. మనుషులతా ఒక్కటే.. సాయం చేసే వేళ .. ఆపదలో ఆపన్న హస్తం అందించే వేళ నీ.. నా.. అన్న భావనకు తావే లేదు. అన్న జ్ఞాన్ని వ్యాప్తి చేస్తోంది లాసా. ఎవరో అన్నారు కన్నీరు తుడిచేవారుండరని..! బాధ ఉంటుంది ఓదార్చేవారుండరని..! ఎవరన్నా రు ఇది తప్పు ఇలా అనుకోవడంలోనే ఉంది న్యూనత. అధిగమిస్తే సొంతమయ్యేది ఆత్మవిశ్వాసం. అటుపై వరించి వచ్చేదే విజయం. ఇంకా చెప్పాలంటే ఈ సామాన్యుడి విజయం శిఖర సమానం.

- రత్నకిశోర్ శంభుమంచాది

ఎందుకంటే..?

లోకాస్సమస్తా సుఖినోభవంతు అన్న అర్షవాక్యా నికి కార్యాచరణ ఇవ్వాలన్నది భరద్వాజ సంకల్పం. ఇందులో భాగంగానే మూడేళ్ల

Printed by N.V.S. prasad, at Srikakulam and published by SATYAM PRINTERS, plot No. 8, Santamma colony, Srikakulam- 532001, Andhrapradesh on behalf of SANCHALANA SAYANKALA PATRIKA SATYAM, Srikakulam. Editor N.V.S. Prasad, Door No. 13-21-19/2, Mondeti Street, Srikakulam, Andhra Pradesh. APTEL No. 2005/17967. Postal Reg. No. D/RNP/SKL-12/12-15.